

రాజరాజేశ్వరిదేవీగా జూబ్లీహిల్స్ పెద్దమ్మతల్లి



లలితాదేవీగా శ్రీనగర్ కాలనీ భ్రమరాంబికాదేవి



శ్రీరామ్ నగర్ కూడలిలో హైందవసేన, నవయుగ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపంలో యాగం చేస్తున్న భక్తులు



రాజ్‌నగర్‌లో అన్నదానం చేస్తున్న కార్పొరేటర్ బాబాఫసియుద్దీన్, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నేత ముస్తఫా

అమ్మవు నీవే.. అఖిల జగాలకు



ఎస్ఎస్‌బీనగర్‌లో శ్రీ కనకదుర్గ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపంలో పూజలు చేస్తున్న భక్తులు



బల్కంపేట ఎల్లమ్మ ఆలయంలో లలితాదేవీగా అమ్మవారు



ఖైరతాబాద్ మహాకాళి ఆలయంలో కుంకుమార్చన నిర్వహిస్తున్న మహిళలు



శ్రీ కట్టమైసమ్మ ఆలయంలో జరిగిన పూజల్లో పాల్గొన్న సనత్‌నగర్ కాంగ్రెస్ ఇన్‌చార్జి కోట నీలిమ, రాజేందర్, ఆలయ ట్రస్టీ సుభాష్ ముదిరాజ్ తదితరులు



మారుతీనగర్ శివపుత్ర అసోసియేషన్ నెలకొల్పిన దుర్గామాత మండపంలో పూజలు నిర్వహిస్తున్న మారుతీనగర్ అధ్యక్షుడు మహేష్‌యాదవ్ తదితరులు

బంజారాహిల్స్/బోరబండ/అమీర్‌పేట/ఖైరతాబాద్/బేగంపేట, సెప్టెంబరు 27 (ఆంధ్రజ్యోతి): దేవీ శరన్నవరాత్రి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. శనివారం జూబ్లీ హిల్స్ శ్రీ పెద్దమ్మ తల్లి ని రాజరాజేశ్వరిదేవీగా అలంకరించి ప్రత్యేక పూజాదికాలు నిర్వహించారు. శ్రీనగర్ కాలనీ భ్రమరాంబికాదేవిని లలితాత్రిపుర సుందరీగా అలంకరించారు. రాజ్‌నగర్ బస్తీలో అమ్మవారి మండపాన్ని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత మహ్మద్ ముస్తఫాతో కలిసి కార్పొరేటర్ ఎం.డి.బాబా ఫసియుద్దీన్ సందర్శించారు. అనంతరం అన్నప్రసాద వితరణను ప్రారంభించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు చెట్టి దేవేందర్, మహేందర్ గౌడ్, సందీప్‌గుప్తా పాల్గొన్నారు.



బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న సీపీ సీవీ ఆనంద్, తదితరులు



లక్డీకాపూల్‌లోని బీఎస్ఎన్ఎల్ కార్యాలయంలో బతుకమ్మ ఆడిపాడిన ఉద్యోగులు, పాల్గొన్న ప్రిన్సిపల్ జనరల్ మేనేజర్ విజయ్‌కుమార్



ఖైరతాబాద్‌లోని వాటర్‌బోర్డు ప్రధాన కార్యాలయంలో బతుకమ్మతో మహిళా ఉద్యోగులు



మనవరాళ్లతో బతుకమ్మ ఆడుతున్న ఎమ్మెల్యే దానం నాగేందర్ సతీమణి అనిత

భక్తిశ్రద్ధలతో పూజించి.. ఆటపాటలతో అలరించి

హైదరాబాద్ సిటీ/బంజారాహిల్స్/బోరబండ/ఎర్రగడ్డ, సెప్టెంబరు 27 (ఆంధ్రజ్యోతి): ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ నివాసంలో బతుకమ్మ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. పలువురు రాజకీయ నాయకులతో పాటు పారిశ్రామిక వేత్తలు, దానం కుటుంబ సభ్యులు ఈ బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు. దానం నాగేందర్‌తోపాటు ఆయన సతీమణి అనిత తన మనవరాళ్లతో బతుకమ్మ ఆడిస్తూ ముచ్చటపడ్డారు. బోరబండ డివిజన్ సైట్ 4,5 కాలనీ పీజేఆర్ గ్రౌండ్‌లో బతుకమ్మ వేడుకలు శుక్రవారం రాత్రి ఘనంగా జరిగాయి. జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతగోపీనాథ్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద, బీఆర్ఎస్ నాయకులు హాజరయ్యారు.



పీజేఆర్ గ్రౌండ్‌లో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత, కార్పొరేటర్ దేదీప్యరావు

తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రతీకి అని మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్‌రెడ్డి అన్నారు. ఖైరతాబాద్ జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. మహిళా అధికారులు, ఉద్యోగినులతో కలిసి వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళా సంక్షేమానికి ట్రేడ్ మార్క్‌గా ప్రజా ప్రభుత్వ పాలన ఉందన్నారు. తెలంగాణ మహిళల సాధికారత, సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేయాలన్న సంకల్పంతో సీఎం రేవంత్‌రెడ్డి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్



గరీబ్‌నగర్ యూపీహెచ్‌సీలో రక్త, మూత్ర పరీక్షలు చేస్తున్న సిబ్బంది

మొబైల్ డేటా ద్వారా ప్రభుత్వాస్పత్రిలో రక్త పరీక్షలు

బేగంపేట, సెప్టెంబరు 27 (ఆంధ్రజ్యోతి): పాటిగడ్డలోని గరీబ్‌నగర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రక్త, మూత్ర పరీక్షలను ఆస్పత్రి సిబ్బంది చేస్తున్నారు. ఇటీవల ఆస్పత్రిలో ఉన్న ఇంటర్‌నెట్ వైర్ తెగిపోవడంతో పరీక్షలను సిబ్బంది నిలిపివేశారు. 'కేబుళ్ల తొలగింపుతో ఇంటర్నెట్ కట్ - పీహెచ్‌సీలో నిలిచిన రక్త, మూత్ర పరీక్షలు' అనే శీర్షికన ఈనెల 15న 'ఆంధ్రజ్యోతి'లో కథనం ప్రచురితమైన విషయం తెలిసిదే. దీంతో వైద్యశాఖ ఉన్నతాధికారులు ఇటీవల ఆస్పత్రిని సందర్శించారు. ఇంటర్నెట్ కేబుల్ కట్ అయిందని నిర్ధారించారు. అయినా, పరీక్షలు చేయాలని ఆదేశాలు ఇవ్వడంతో విధిలేని పరిస్థితిలో సిబ్బంది ఫోన్‌లోని మొబైల్ డేటా ద్వారా ఇటీవల నుంచి రక్త, మూత్ర పరీక్షలు చేస్తున్నారు. శనివారం బేగంపేట కాంగ్రెస్ నాయకులు హనీఫ్‌ఖాన్, బబ్లూ తదితరులు ఆస్పత్రిని సందర్శించి పరీక్షల తీరును పరిశీలించారు. ఇంటర్నెట్ వచ్చేలా చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.

బస్తీల్లో కనీస వసతుల కల్పనకు కృషి

బోరబండ, సెప్టెంబరు 27 (ఆంధ్రజ్యోతి): బస్తీల్లో కనీస వసతుల కల్పనకు కృషి చేస్తున్నట్లు బోరబండ కార్పొరేటర్ ఎం.డి.బాబాఫసియుద్దీన్ తెలిపారు. బోరబండ డివిజన్ భారత్ నగర్ బస్తీలో రూ.17.30 లక్షల వ్యయంతో వేయనున్న డ్రైనేజీ పైపులైన్ పనులను కాంగ్రెస్ పార్టీ ఖమ్మం జిల్లా సీనియర్ నాయకుడు మహ్మద్ ముస్తఫాతో కలిసి శనివారం ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ బండారి అశోక్, బస్తీ అధ్యక్షుడు సయ్యద్ ఖయ్యూమ్, ఎం.డి.ఖలీల్, వాహెద, పాషా, చెట్టి దేవేందర్, బాలరాజు, మహేందర్‌గౌడ్, జై భీమ్ యాదగిరి, బాలు పాల్గొన్నారు.



టీటీడీ లోకల్ అడ్వైజరీ కమిటీ సభ్యుడిగా ప్రమాణస్వీకారం చేసేందుకు బోరబండ స్వరాజ్ నగర్‌లోని శ్రీ హరిహర క్షేత్రంలో సతీసమేతంగా అమ్మవారి పూజలకు హాజరైన జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర ఇన్‌చార్జి నేమూరి శంకర్‌గౌడ్
● బోరబండ, ఆంధ్రజ్యోతి

కొండా లక్ష్మణ్ బాపూజీకి ఘన నివాళి



బాపూజీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న దత్తాత్రేయ తదితరులు

ఖైరతాబాద్, సెప్టెంబరు 27 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ జాతిపిత కొండా లక్ష్మణ్ బాపూజీ 110వ జయంతిని సామాజిక తెలంగాణ వారోత్సవాలలో భాగంగా జలదృశ్యంలోని ఆయన బాపూజీ విగ్రహం వద్ద నిర్వహించారు. బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షుడు దాసు సురేష్, కొండా లక్ష్మణ్ బాపూజీ గ్లోబల్ ఫెడరేషన్ చైర్మన్ రాపోలు జ్ఞానేశ్వర్ నిర్వహించిన కార్యక్రమంలో పలువురు ప్రముఖులు ఆయనకు నివాళులర్పించారు. కొండా లక్ష్మణ్ బాపూజీ నిజాయితీ, నిబద్ధత, పోరాటపటిమ, కార్యక్రమాల పట్ల అకుంఠిత దీక్షతో ఉండేవారని మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ గుర్తు చేశారు. ఎమ్మెల్సీ ఎల్.రమణ మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ చేనేత కులాల అభివృద్ధికి పాటుపడుతూనే వెనుకబడిన కులాల అభివృద్ధికి కృషి చేశారన్నారు. ఎమ్మెల్సీ బండా ప్రకాష్ మాట్లాడుతూ రాష్ట్ర సాధనే లక్ష్యంగా పుట్టిన తెలంగాణ రాష్ట్ర సమితికి తన ఇంటిని పార్టీ కార్యాలయంగా మార్చిన మహోన్నత వ్యక్తి బాపూజీ అని అన్నారు. సామాజిక తెలంగాణను సాధించినప్పుడే ఆయనకు నిజమైన నివాళి అని శాసనమండలి ప్రతిపక్ష నాయకుడు మధుసూదనాచారి అన్నారు. నిజాం మీద పోరాటం చేసిన యోధుడు అని విశ్రాంత ఐఏఎస్ చిరంజీవులు అన్నారు. బీసీ నాయకులు జాజుల శ్రీనివాస్‌గౌడ్, మేకల నరేందర్, బీజేపీ బీసీ మోర్చా నాయకుడు ఆనంద్‌గౌడ్, బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్, సభ్యులు సురేందర్, ప్రకాష్, నిమ్స్ లైజెనింగ్ ఆఫీసర్ డాక్టర్ రమేష్, బీసీ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు తిరందాసు యాదగిరి, డాక్టర్ సమత, కర్నాటి ధనుంజయ, కర్నాటి వెంకటేష్, విద్యార్థి, యువజన సంఘాల నేతలు బాపూజీకి నివాళులర్పించారు. ఫెడరేషన్ చైర్మన్ రాపోలు జ్ఞానేశ్వర్ అతిథులను ఆహ్వానించారు.

వరద బాధితులకు నిత్యావసరాలు పంపిణీ



వరద బాధితులకు నిత్యావసర కిట్లు పంపిణీ చేస్తున్న ఐఐఎంసీ ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ విద్యార్థులు

ఖైరతాబాద్, సెప్టెంబరు 27 (ఆంధ్రజ్యోతి): లక్డీకాపూల్ ఐఐఎంసీ కళాశాల జాతీయ సేవా పథకం యూనిట్లు, హైదరాబాద్ జిల్లా ఆర్యవైశ్య సంఘం సంయుక్త ఆధ్వర్యంలో వర్షాలకు వీధిన పడ్డ కుటుంబాలను ఆదుకున్నారు. కామారెడ్డి జిల్లాలోని రాజంపేట మండలం గుండారం గ్రామ పరిధిలో ముంపునకు గురైన లేత మామిడితండా, నడిమితండా, ఎల్లాపూర్‌తండా, దూప్‌సింగ్‌తండా, రాజంపేట్, కామారెడ్డిలోని పలు ప్రాంతాలను పరిశీలన చేసి గుర్తించిన 100 వరద బాధిత కుటుంబాలకు మూడు లక్షల విలువ గల 15 రకాల నిత్యావసర సరుకులతో కూడిన కిట్లు శనివారం పంపిణీ చేశారు. ఈ కిట్లలో బియ్యం, కందిపప్పు, చక్కెర, రవ్వతో పాటు 15 రకాల సరుకులు ఉన్నాయని కళాశాల ప్రిన్సిపాల్, ఎన్ఎస్ఎస్ చైర్మన్ కె.రఘువీర్ సరుకులతో కూడిన బస్సును ప్రారంభిస్తూ చెప్పారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు ఈ.రామకృష్ణ, సత్యనారాయణ, ఎన్‌సీసీ ఆఫీసర్ వసంత్ కుమార్ ఆధ్వర్యంలో ఐఐఎంసీ కళాశాల, జాతీయ సేవా పథకం వాలంటీర్లు 10 మంది, ఎన్‌సీసీ క్యాడెట్లు 14 మంది కామారెడ్డికి వెళ్లి కిట్లను పంపిణీ చేశారు.

ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్ స్థలం చుట్టూ ఫెన్సింగ్

వెంగళరావునగర్, సెప్టెంబరు 27 (ఆంధ్రజ్యోతి): వెంగళరావునగర్ కాలనీలో శిథిలావస్థకు చేరుకున్న ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్‌ను కొద్ది రోజుల క్రితం హైడ్రా కూల్చి వేసింది. శిథిలాలను తొలగించి స్థలాన్ని చదును చేశారు. గురువారం హైడ్రా సిబ్బంది ఆ స్థలం కబ్జా కాకుండా ఉండేందుకు చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేస్తున్నారు. స్థలం మధ్యలో ఈ స్థలం యూసుఫ్‌గూడ సర్వే నెంబర్ 45,46,47లో ఉంది, రాష్ట్ర హౌసింగ్ బోర్డుకు చెందింది. లే అవుట్‌లో ఓపెన్ స్పేస్ అని ఉంది. హైడ్రా సంరక్షిస్తుంది అని బోర్డును శుక్రవారం రాత్రి ఏర్పాటు చేశారు.



ప్రొటెక్టెడ్ బై హైడ్రా అని బోర్డు ఏర్పాటు చేసిన హైడ్రా సిబ్బంది



అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న మంత్రులు పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు

జూబ్లీహిల్స్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

● మంత్రులు పొన్నం, తుమ్మల

బంజారాహిల్స్, సెప్టెంబరు 27 (ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్ నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్ అన్నారు. సోమాజిగూడ డివిజన్ నాగార్జుననగర్ కాలనీలో రూ.40 లక్షలతో తాగునీరు, డ్రైనేజీ పైప్‌లైన్ పనులను శనివారం వారు కార్పొరేటర్ వనం సంగీతాశ్రీనివాస్‌యాదవ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోట్ల రూపాయల నిధులతో జూబ్లీహిల్స్‌లో అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. నియోజకవర్గంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించేందుకు స్థానికులు వివేకంతో ఓటు వేయాల ని సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న ఆస్టర్ ప్రైమ్ ఆస్పత్రి వైద్యులు, సిబ్బంది

గుండె వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

అమీర్‌పేట, సెప్టెంబరు 27 (ఆంధ్రజ్యోతి): వయస్సుతో నిమిత్తం లేకుండా రోజురోజుకూ దేశంలో గుండె వ్యాధులు పెరిగిపోతున్నాయని, వీటి పట్ల నగర ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆస్టర్ ప్రైమ్ ఆస్పత్రి సీఈఓ డాక్టర్ హరి కుమార్‌రెడ్డి అన్నారు. ప్రపంచ హృద్రోగ దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం ఆస్టర్ ప్రైమ్ ఆస్పత్రి వైద్యులు, సిబ్బంది గుండె వ్యాధులపై అవగాహన కల్పించేందుకు పంజాగుట్ట ఉల్ హలమ్ ఫార్మసీ కళాశాల నుంచి అమీర్‌పేట ఆస్టర్ ప్రైమ్ ఆస్పత్రి వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఆస్పత్రి వైద్యులు అనుపమ, సాయి, రవి శంకర్, లంక కృష్ణ, సుష్మారాణి, ఎంవీఎన్ సురేష్, వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

బేగంపేట ఇన్‌స్పెక్టర్‌గా సైదులు

బేగంపేట, సెప్టెంబరు 27 (ఆంధ్రజ్యోతి): బేగంపేట ఇన్‌స్పెక్టర్‌గా పి. సైదు లు శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఇక్కడ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహించిన ప్రసాద్‌రావు స్పెషల్ బ్రాంచికి బదిలీపై వెళ్లగా అక్కడ ఇన్‌స్పెక్టర్‌గా ఉన్న సైదులును బేగంపేటకు ఉన్నతాధికారులు బదిలీ చేశారు. కాగా, ప్రసాద్‌రావుకు సిబ్బంది సన్మానం చేశారు. ఈ కార్యక్రమానికి బేగంపేట ఏసీపీ గోపాలకృష్ణమూర్తి హాజరయ్యారు. కార్యక్రమంలో డీఐ శ్రీనివాసులు, ఎస్ఐలు శ్రీధర్, శ్రవణ్‌కుమార్, షరీఫ్, గౌతమిరెడ్డి, సచ్చిదానందం పాల్గొన్నారు.



సైదులు

ఎన్‌సీసీ క్యాడెట్లకు శిక్షణ

ఖైరతాబాద్, సెప్టెంబరు 27 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ 3వ బెటాలియన్ నిర్వహిస్తున్న ఎన్‌సీసీ క్యాడెట్ల వార్షిక శిక్షణా శిబిరాన్ని హైదరాబాద్ గ్రూప్ కమాండర్ కల్నల్ ప్రశాంత్ కుమార్ శనివారం సందర్శించారు. ఈనెల 22 నుంచి అక్టోబరు 1 వరకు కొంపల్లి శివ శివాని కళాశాలలో జరుగుతున్న ఈ శిబిరాన్ని 3వ తెలంగాణ బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కల్నల్ శరత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. నగరానికి చెందిన సైఫాబాద్ పీజీ, ఐఐఎంసీ, నిజాం, జాగృతితో పాటు కళాశాలలు, పాఠశాలలకు చెందిన సుమారు 572 మంది ఎన్‌సీసీ క్యాడెట్లు శిబిరంలో పాల్గొంటున్నారు. ఈ శిబిరంలో విద్యార్థులకు శారీరక దారుఢ్యం, మానసిక సన్నద్ధత, ఫైరింగ్, సమాజ సేవ, విపత్తు నిర్వహణ, నాయకత్వ లక్షణాలు, దేశ రక్షణలో విద్యార్థుల పాత్ర తదితర అంశాల్లో శిక్షణ ఇస్తున్నారు. క్యాంపును అడ్మినిస్ట్రేషన్ అధికారి లెఫ్టినెంట్ కల్నల్ మంజుల శర్మ, అధికారులు మేజర్ సిలార్, లెఫ్టినెంట్ సంజీవ్ కుమార్ సింగ్, సుబేదార్ మేజర్ విజయ్, సుబేదార్ ప్రవీణ్ నిర్వహిస్తున్నారు.



సూర్యప్రభ వాహనసేవ

శ్రీనగర్ కాలనీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీవారికి సూర్యప్రభ వాహనసేవ నిర్వహించారు

- బంజారాహిల్స్, ఆంధ్రజ్యోతి

గ్రూప్-1పై సిట్టింగ్ న్యాయమూర్తి, సీబీఐతో విచారణ జరిపించాలి

పంజాగుట్ట, సెప్టెంబరు 27 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో ఎన్నో సంవత్సరాల తర్వాత నిర్వహించిన గ్రూప్-1 పరీక్షలో ఎన్నో అవకతవకలు జరిగాయని, వాటిపై సిట్టింగ్ న్యాయమూర్తి, సీబీఐతో విచారణ జరిపించాలని తెలంగాణ విద్యార్థి ఐక్య వేదిక ప్రతినిధి జనార్దన్, భూక్యా కుమార్ డిమాండ్ చేశారు. శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో నిరుద్యోగులు, అభ్యర్థులతో కలిసి వారు మాట్లాడారు. గ్రూప్-1 నియామక పత్రాల అందజేతను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ లక్ష సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. ప్రకటించిన జాబితాలో పేర్లు, కులం లేదని, నాన్ లోకల్స్‌కు కూడా స్థానిక రిజర్వేషన్ ఇచ్చారని ఆరోపించారు. సమావేశంలో ఇంద్రనాయక్, కాశీనాథ్, చంద్రశేఖర్ చేపూరి, నెల్లూరి ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.


ఉజ్జయినీ మహాకాళి అమ్మవారిని దర్శించుకున్న తెలంగాణ హైకోర్టు జడ్జి మాధవి


భవానీదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు


లలితా త్రిపుర సుందరీ దేవీ అలంకరణలో కనకదుర్గ అమ్మవారు


కనకదుర్గ ఆలయంలో అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు

జగజ్జనని.. ఐశ్వర్య ప్రదాయిని


హస్మత్‌పేట్ చౌరస్తాలో అమ్మవారిని దర్శించుకున్న డిప్యూటీ సీఎం సతీమణి నందిని


మేడిబావి ముత్యాలమ్మ పోచమ్మ ఆలయంలో అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఆలయ చైర్మన్ కళాప్రకాశ్ తదితరులు


ముత్యాలమ్మ ఆలయంలో కుంకుమార్చనలో పాల్గొన్న మహిళలు


లాల్‌బజార్ మహాకాళి ఆలయంలో పూజలందుకుంటున్న అమ్మవారు


రసూల్‌పురాలో అమ్మవారి పూజలో పాల్గొన్న కంటోన్మెంట్ పాలక మండలి మాజీ ఉపాధ్యక్షుడు సాద కేశవరెడ్డి

సికింద్రాబాద్/ బౌద్ధనగర్/ తిరుమలగిరి, సెప్టెంబరు 27 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్, సనత్‌నగర్, కంటోన్మెంట్ నియోజకవర్గాల్లో దేవీ శరన్నవరాత్రి వేడుకలు శనివారం భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఆలయాలు, కాలనీలు, బస్తీలు, ప్రధాన కూడళ్లలో ఏర్పాటు చేసిన మండపాల్లో కొలువుదీరిన అమ్మవారిని భక్తులు దర్శించుకున్నారు. పలు ఆలయాల్లో కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు. దేవీ శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా నిర్వహిస్తున్న ఆధ్యాత్మిక, సాంస్కృతిక ప్రదర్శనలు అందరిని ఆకట్టుకుంటున్నాయి. పలు అమ్మవారి మండపాల వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సికింద్రాబాద్ ఉజ్జయినీ మహాకాళి ఆలయంలో హైకోర్టు జడ్జి మాధవి, హస్మత్‌పేటలో డిప్యూటీ సీఎం సతీమణి నందిని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. బౌద్ధనగర్ కనకదుర్గ ఆలయంలో అమ్మవారు శ్రీలలితా త్రిపుర సుందరిదేవీ, పోచమ్మ, ముత్యాలమ్మ ఆలయంలో అమ్మవారు మధుర మీనాక్షిదేవీ అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు.


వారాహి సిల్క్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న సినీనటి సంయుక్తమీనన్, యాంకర్ సుమ, వారాహి సిల్క్స్ ఎండీలు మణిదీప్ ఏచూరి, డా.స్పందన

వారాహి సిల్క్స్ ప్రారంభం

● పాల్గొన్న సినీ నటి సంయుక్తమీనన్, యాంకర్ సుమ

హైదరాబాద్ సిటీ, సెప్టెంబరు 27 (ఆంధ్రజ్యోతి): వేలాది రకాల అద్భుతమైన పట్టు, ఫ్యాన్సీ, కాటన్ చీరలలను ప్యాట్నీ సెంటర్‌లోని వారాహి సిల్క్స్‌లో అందుబాటులో ఉంచామని సంస్థ ఎండీలు మణిదీప్ ఏచూరి, డాక్టర్ స్పందన తెలిపారు. వారాహి సిల్క్ నాల్గవ శాఖను శనివారం ప్యాట్నీ సెంటర్‌లో సినీ నటి సంయుక్త మీనన్, యాంకర్ సుమకనకాలతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వారాహి సిల్క్స్ ప్యాట్నీ సెంటర్ షోరూమ్ వినియోగదారులకు అత్యంత సౌకర్యంగా షాపింగ్ చేసే గొప్ప అనుభూతిని పంచుతుందన్నారు. వారాహి సిల్క్స్ నాల్గవ షోరూమ్ కాగా హైదరాబాద్‌లో ఇది తమకు మూడో షోరూం అని వారు తెలిపారు. రాబోయే దసరా, దీపావళితోపాటు వివాహాది వేడుకలకు కావాల్సిన వస్త్రాలను అందుబాటులో ఉంచామన్నారు. చీరల ప్రారంభ ధర రూ. 500 నుంచి ప్రారంభం అవుతాయని, పండుగ సందర్భంగా ప్రత్యేక ఆఫర్లు ఉన్నాయని, ప్రతి రూ.10వేల కొనుగోలుపై 22 క్యారెట్ల బంగారు నాణెం ఇస్తున్నామని తెలిపారు. ఆ ఆఫర్ వచ్చే నెల 5వరకు ప్యాట్నీ సెంటర్‌లోని షోరూమ్‌లో మాత్రమే అందుబాటులో ఉంటుందన్నారు.


అమ్మవారిని దర్శించుకున్న మాజీ మంత్రి మల్లారెడ్డి

భవిష్యత్తు బీఆర్ఎస్‌దే: మల్లారెడ్డి

బోయినపల్లి, సెప్టెంబరు 27 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా బీఆర్ఎస్ పార్టీ గెలుపు ఖాయమని, భవిష్యత్తు బీఆర్ఎస్‌దేనని మాజీ మంత్రి మల్లారెడ్డి అన్నారు. కంటోన్మెంట్ నియోజకవర్గం బోయినపల్లి పోలీస్ స్టేషన్ వద్ద టింకుగౌడ్ యువసేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారిని మల్లారెడ్డి శనివారం దర్శించుకున్నారు. అనంతరం మండపం దగ్గర ఏర్పాటు చేసిన అల్పాహారాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో బీఆర్ఎస్ గెలుపు తథ్యమని స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా పార్టీ కార్యకర్తలు పని చేయాలని సూచించారు. కార్యక్రమంలో మండప నిర్వాహకులు, పలువురు సాంస్కృతిక కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

పెన్షన్లు పెంచాలి: మందకృష్ణమాదిగ

సికింద్రాబాద్, సెప్టెంబరు 27 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల వేళ ఇచ్చిన హామీ మేరకు పెన్షన్లు పెంచాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం సిక్‌విలేజీలో జరిగిన కంటోన్మెంట్ సన్నాహక సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. పెన్షన్ పెంచకపోతే చలో హైదరాబాద్ పేరిట పరేడ్ గ్రౌండ్‌లో లక్షలాది మందితో నవంబర్‌లో మహాగర్జన సదస్సు నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో బాబు, వెంకట్‌స్వామి, మధుకర్, విశ్వనాథ్, ప్రవీణ్, రాకేష్, శ్రీను, భూమయ్య, రాజు, రేఖ, సువర్ణ, భానుమతి, అనిత తదితరులు పాల్గొన్నారు.

పేదలకు వరం సీఎంఆర్ఎఫ్: ఎమ్మెల్యే


లబ్ధిదారులకు చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే పద్మారావుగౌడ్

బౌద్ధనగర్, సెప్టెంబరు 27 (ఆంధ్రజ్యోతి): పేదలకు సీఎంఆర్ఎఫ్ వరం లాంటిదని సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావుగౌడ్ అన్నారు. సీతాఫల్‌మండి క్యాంపు కార్యాలయంలో 37 మంది లబ్ధిదారులకు రూ.13లక్షల విలువ చేసే సీఎంఆర్ఎఫ్ చెక్కులను శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, వివిధ రుగ్మతలతో సతమతమవుతూ తన కార్యాలయాన్ని ఆశ్రయించిన వారికి మెరుగైన వైద్యం అందించేందుకు కృషి చేస్తున్నానని చెప్పారు. కార్యక్రమంలో కార్పొరేటర్ సునీత, నాయకులు రామచందర్, కృష్ణ, అశ్విన్, టీఆర్‌టీ శేఖర్, సాయికృష్ణ పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో వసతుల కొరత

● బీజేవైఎం డివిజన్ అధ్యక్షుడు ఉదయ్

అడ్డగుట్ట, సెప్టెంబరు 27 (ఆంధ్రజ్యోతి): అడ్డగుట్ట ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో కనీస వసతులు లేవని, వెంటనే ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుని ఆరోగ్య కేంద్రంలో మౌలిక వసతులు కల్పించాలని బీజేవైఎం డివిజన్ అధ్యక్షుడు గెల్లు ఉదయ్‌యాదవ్ డిమాండ్ చేశారు. బీజేపీ డివిజన్ అధ్యక్షురాలు గాజుల సౌందర్యతో కలిసి తుకారాంగేట్‌లోని అడ్డగుట్ట ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని శనివారం ఆయన సందర్శించారు. ఆస్పత్రిలో అందిస్తున్న సేవలపై ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి సాయిగీతను వారు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమలో బీజేపీ డివిజన్ ప్రధాన కార్యదర్శి సాయన్న, చింటు, శివాజీ, హంస రాజు, స్వామి, శ్యామ్, శ్రీకాంత్‌చారి, రాజారాం, వసంత పాల్గొన్నారు.


చెరువును తలపిస్తున్న బోయినపల్లి మర్రి రామిరెడ్డి కాలనీ

నీటిలోనే కాలనీలు

బోయినపల్లి, సెప్టెంబరు 27 (ఆంధ్రజ్యోతి): కంటోన్మెంట్ బోర్డు ఆరవ వార్డు నెల్లూరు పోచమ్మ, మర్రిరామిరెడ్డి కాలనీలు ఇంకా నీటిలోనే ఉన్నాయి. గురు, శుక్ర, శనివారాల్లో కురిసిన భారీ వర్షానికి మోకాలి లోతు నీళ్ల చేరాయి. దీంతో స్థానికులు బయటకు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: తహసీల్దార్ భిక్షపతి

తిరుమలగిరి, సెప్టెంబరు 27 (ఆంధ్రజ్యోతి): నగరంలో భారీ వర్షాలు కురుస్తున్న వేళ తిరుమలగిరి మండల ప్రజలు అప్రమత్తంగా ఉంటూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని తిరుమలగిరి తహసీల్దార్ భిక్షపతి సూచించారు. శనివారం ఆయన మాట్లాడుతూ, నగరంలో మరికొన్ని రోజులు వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. శిథిలావస్థకు చేరిన ఇళ్లలో, గుడిసెల్లో ఉంటున్న వారు మరింత జాగ్రత్తగా ఉండాలన్నారు.

రైలు నుంచి జారి పడి ప్రయాణికుడి మృతి

సికింద్రాబాద్ రైల్వేస్టేషన్, సెప్టెంబరు 27 (ఆంధ్రజ్యోతి): ప్రమాదవశాత్తు రైలు నుంచి జారిపడిన ప్రయాణికుడు మృతి చెందాడు. ఈ సంఘటన చర్లపల్లి రైల్వే స్టేషన్ సమీపంలో శనివారం జరిగింది. రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చర్లపల్లి స్టేషన్ సమీపంలో రైలు పట్టాల వద్ద గుర్తు తెలియని ఓ వ్యక్తి చనిపోయి ఉన్నాడని స్థానికులు రైల్వే పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు ప్రమాదవశాత్తు రైలు నుంచి జారి పడి చనిపోయాడని తెలిపారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని గాంధీ ఆస్పత్రికి తరలించారు. కేసు దర్యాప్తులో ఉంది.

సద్దుల బతుకమ్మకు ఏర్పాట్లు పూర్తి చేయాలి

● ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్


అధికారులతో సమావేశమైన ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్

మారేడుపల్లి, సెప్టెంబరు 27 (ఆంధ్రజ్యోతి): సద్దుల బతుకమ్మ వేడుకల్లో మహిళలు, ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లను త్వరగా పూర్తి చేయాలని మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ అధికారులను ఆదేశించారు. కర్బాల మైదానంలో ఈ నెల 30న నిర్వహించనున్న సద్దుల బతుకమ్మ ఏర్పాట్లపై శనివారం మారేడుపల్లి క్యాంపు కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో ఎమ్మెల్యే సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం కర్బాల మైదానంలో సద్దుల బతుకమ్మను ఘనంగా నిర్వహిస్తున్నామని గుర్తు చేశారు. ఈ సారి కూడా బతుకమ్మ వేడుకల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులకు సూచించారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడకుండా మొబైల్ జనరేటర్లను అందుబాటులో ఉంచాలని అధికారులకు సూచించారు. బతుకమ్మ ఆడేందుకు వచ్చే మహిళలు ఎలాంటి అసౌకర్యానికి గురికాకుండా అన్నిశాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. సమావేశంలో కార్పొరేటర్ హేమలత, మాజీ కార్పొరేటర్ అరుణగౌడ్, మల్లికార్జున్‌గౌడ్, నాయకులు శ్రీనివాస్ గౌడ్, స్కైలాబ్‌యాదవ్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

డ్రైనేజీ నిర్మాణ పనుల పరిశీలన

అడ్డగుట్ట, సెప్టెంబరు 27 (ఆంధ్రజ్యోతి): అడ్డగుట్ట డివిజన్‌లోని రియో పాయింట్ హోటల్ వద్ద కొనసాగుతున్న డ్రైనేజీ నిర్మాణ పనులను శనివారం కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మి పరిశీలించారు. వీలైనంత త్వరగా డ్రైనేజీ నిర్మాణ పనులు పూర్తి చేయాలని ఆమె అధికారులను ఆదేశించారు. భారీ వర్షాల నేపథ్యంలో బస్తీల్లోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో జల మండలి డీజీఎం విద్యాసాగర్, ఏఈ స్రవంతి, బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్, ఎల్లయ్య, దేవయ్య, సత్తయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



కొండా లక్ష్మణ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న బీజేపీ నేత రవిప్రసాద్‌గౌడ్

తెలంగాణకు గర్వకారణం కొండా లక్ష్మణ్

బౌద్ధనగర్, సెప్టెంబరు 27 (ఆంధ్రజ్యోతి): తెలంగాణకు కొండా లక్ష్మణ్ బాపూజీ గర్వకారణమని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రవి ప్రసాద్‌గౌడ్ కొనియాడారు. బౌద్ధనగర్ దుకాణ యాజమానుల సంఘం ఆధ్వర్యంలో శనివారం కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల్లో పాల్గొన్న రవిప్రసాద్‌గౌడ్ కొండా లక్ష్మణ్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీజేపీ డివిజన్ అధ్యక్షుడు సాయిప్రసాద్‌గౌడ్, నాయకులు శ్యాంకుమార్, ఉపేందర్‌బాబు, హర్షద్, జ్ఞానేశ్వర్‌రాజు, దిలీప్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

లష్కర్ జిల్లా సాధనకు కృషి: మహేందర్


నియామకపత్రం అందుకుంటున్న మహేందర్

చిలకలగూడ, సెప్టెంబరు 27 (ఆంధ్రజ్యోతి): లష్కర్ జిల్లా సాధనకు తన వంతుగా కృషి చేస్తానని మహేందర్ అన్నారు. లష్కర్ జిల్లా సాధన సమితి బీసీ సెల్ అధ్యక్షుడిగా మెట్టుగూడకు చెందిన ర్యాల మహేందర్‌ని నియమిస్తూ శనివారం జిల్లా అధ్యక్షుడు పవన్‌కుమార్‌గౌడ్ నియామక పత్రాన్ని అందజేశారు. లష్కర్‌అన్ని రంగాలలో అభివృద్ధిలో కుంటు పడిందని, లష్కర్ జిల్లా ఏర్పాటుకు తన వంతు కృషి చేస్తానని మహేందర్ అన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బాలరాజుయాదవ్, మహిళ అధ్యక్షురాలు గీత, శైలేందర్, సునీల్, కృష్ణ, వినోద్ పాల్గొన్నారు.

ఇంట్లో షార్ట్‌సర్క్యూట్.. వస్తువులు దగ్ధం

అడ్డగుట్ట, సెప్టెంబరు 27 (ఆంధ్రజ్యోతి): ప్రమాదవశాత్తు విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధమైన సంఘటన తుకారంగేట్‌లోని నందానగర్‌లో శుకవారం అర్ధరాత్రి జరిగింది. ప్రమాదంలో ఇంట్లోని వస్తువులు పూర్తిగా దగ్ధమయ్యాయి. తుకారంగేట్‌లోని నందానగర్‌కు చెందిన యాదగిరి ఇంట్లో శుక్రవారం అర్ధరాత్రి విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ జరగడంతో వస్తువులు దగ్ధమయ్యాయి. ఆ సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. సమాచారం అందుకున్న సికింద్రాబాద్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే సంతోష్‌కుమార్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ నాయకుడు సృజన్‌కుమార్ వారి ఇంటికి వెళ్లి ధైర్యం చెప్పారు. నిత్యావసర వస్తువులు, రూ.50వేల నగదు అందజేస్తామని హామీనిచ్చారు. విషయం తెలుసుకున్న మారేడుపల్లి రెవెన్యూ సిబ్బంది శనివారం దగ్ధమైన ఇంటిని పరిశీలించారు.


బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న హైడ్రా కమిషనర్ రంగనాథ్


బతుకమ్మ ఆడుతున్న గాంధీ మెడికల్ కాలేజీ ఉద్యోగులు

ఘనంగా బతుకమ్మ వేడుకలు

హైదరాబాద్ సిటీ, సెప్టెంబరు 27 (ఆంధ్రజ్యోతి): నగరంలోని బుద్ధభవన్‌లో రాష్ట్ర మహిళా కమిషన్ ఆధ్వర్యంలో శనివారం బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయంలోని మహిళా ఉద్యోగులు ఆటపాటలతో బతుకమ్మను కొలిచారు. కార్యక్రమంలో హైడ్రా కమిషనర్ రంగనాథ్, మహిళా కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ల శారద తదితరులు పాల్గొన్నారు.

గాంధీలో బతుకమ్మ వేడుకలు

అడ్డగుట్ట: గాంధీ మెడికల్ కాలేజీలో శనివారం బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. గాంధీ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డా. ఇందిరా ఆధ్వర్యంలో వైద్యులతో పాటు అడ్మినిస్ట్రేషన్ సిబ్బంది, మహిళా అధికారులు వేడుకల్లో పాల్గొని బతుకమ్మ ఆడిపాడారు. బతుకమ్మ పండుగ ఆవశ్యకతను ప్రిన్సిపాల్ డా. ఇందిరా వివరించారు. కార్యక్రమంలో కాలేజీ వైస్ ప్రిన్సిపాల్ రాజారాం, వైద్యులు రవిశేఖర్‌రావు, ప్రొఫెసర్లు సుభోద్, కోటేశ్వరమ్మ, రమాదేవి, చంద్రశేఖర్ రావు, ఈఎన్‌టీ విభాగాధిపతి ప్రొ.భూపేందర్‌రాథోడ్, ఏఓ ప్రవీణ్‌కుమార్, ఎంవీ వేణుగోపాల్‌గౌడ్, ఆఫీస్ సూపరింటెండెంట్ సురేష్‌కుమార్, శివ ప్రభుసింగ్, లక్ష్మణరావు, ల్యాబ్ టెక్నీషియన్లు శివలీల, నర్సులు తదితరులు పాల్గొన్నారు.